# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 07 పేజీలు - 6 ఆదివారం 01 డిసెంబర్ 2024


## విజయనగరంలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి

**తొలి అక్షరం/విజయనగరం జిల్లా, నవంబర్ 30:** విజయనగరం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున భోగాపురం మండలం పోలిపల్లి జాతీయ రహదరాపై లారీ, కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుడిని చికిత్స కోసం ఆస్పత్రిక తరలించగా.. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారంతా శ్రీకాకుళం పట్టణానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



● రైతుల కష్టాలు ఏంటో నాకు తెలుసు ● పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ● పాలమూరు జిల్లాలో రైతు పండుగ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

# పాలమూరు గడ్డ రైతుల వేదిక

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్, నవంబర్ 30:** దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. దొరల గడీలను కూల్చివేసి రాష్ట్రంలో మార్పు రావాలని 2023 నవంబర్ 30న ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**నాకు ఈ అవకాశం వస్తుందని ఏనాడు అనుకోలేదు...**

తాను వనపర్తిలో చదువుతున్నప్పుడు ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నానని చెప్పారు. అయితే ఈ అవకాశం తనకు వస్తుందని అనుకోలేదు అని అన్నారు. సరిగ్గా 70 ఏళ్ల తర్వాత బూర్గుల రామకృష్ణారావు తర్వాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లిని వదిలి తెలంగాణ సీఎం అయ్యాడు అని రేవవత్ రెడ్డి అన్నారు.

**కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి..**

పదేళ్లలో రైతులకు బీఆర్ఎస్ ఏం చేసిందో మాకంటే మీకే బాగా తెలుసని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేసుకుంటే ఉరే అని కేసీఆర్ అన్నారని కానీ మా ప్రభుత్వంలో వరి పండిస్తే రూ.500 బోనస్ ఇస్తున్నామని.. ఇది చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టారని.. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసి

వివరాలు 2లో

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 30 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది.

వివరాలు 2లో

ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన

## ప్రియాంకా గాంధీ

● ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తొలి అక్షరం/తిరువనంతపురం,నవంబర్ 30:** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగు పెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా

వివరాలు 2లో

విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు

## గురుకుల బాట

● గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు ● నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 30:** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని

వివరాలు 2లో




## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

● హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్ ● చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్‌రోజుకు 100పైగా కేసులు నమోదు ● న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

● భారత్ గణనీయమైన పురోగతి

● 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం

● ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 30 :** భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను

వివరాలు 2లో

మెట్రో ప్రయాణికులకు

## భారీ శుభవార్త

● శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..

● నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు




అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని

## ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




317 జీవోపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్

వివరాలు 2లో

# టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 20 వరకు దరఖాస్తులు స్వీకరిం చింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫ్ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

# ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

# మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**- శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..**

**- నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు**

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 30:** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.



# పాలమూరు గడ్డ రైతుల వేదిక

(మొదటి పేజీ తరువాయి)

వారు కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్క నీరు రాలేదు అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాయి.కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. ఏడాది లోపే 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. **బీఆర్ఎస్ అభివృద్ధిని అడ్డుకుంటుంది..** పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఆరోపించారు. గతంలో ఎంపీగా ఉండి కెసిఆర్ మహబూబ్నగర్ జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లేనన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగ్గచర్ల రైతులకు సూచించారు.జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో భూసేకరణ చేయకుంటే నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా అని అన్నారు. అప్పుడు కూడా ఇలాగే అడ్డుకొని అధికారులను కొడితే పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకోండి అని తెలిపారు.**బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి..** బీఆర్ఎస్ నమ్మితే నష్టపోయేది మనమే వారి మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు అని చెప్పారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు.ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని అన్నారు. పాలమూరు ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఈ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

# ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

- **హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్**
- **చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్**
- **రోజుకు 100పైగా కేసులు నమోదు**
- **న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 30:** గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్‌ఎఫ్‌ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

# 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్లు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్నే ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

(మొదటి పేజీ తరువాయి)

కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ US డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ISRO, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

# అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

- **పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి**
- **నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 30:** దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

## తొలి అక్షరముకు స్పందన

- స్పందించిన అధికారులు
- గేట్ వాల్ పైమూసిన వేసిన మూత పంచాయతీ శాఖ అధికారులు






తొలి అక్షరం
తెలుగు దినపత్రిక
ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.
గేట్ వాల్ మూత తీయడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
- మండల కేంద్రంలో అధికారులు ఉన్నారా లేదా
- ఇంత నిర్లక్ష్యము
- ఒక సంవత్సరం అయినా గేట్ వాల్కు మూయలేదు

తొలి అక్షరం/నరసింహుల పేట: నరసింహుల పేట మండల కేంద్రంలో హై స్కూల్ ఎదురుగా గత సంవత్సరం నుండి గేట్ వాల్ మూత వేయడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ గేట్ వాల్ మూత వేయకపోవడంతో వల్ల చెత్తాచెదారం చేరుకొని కలుషిత నీళ్లు వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు దీనివల్ల కొంతమంది వాహనదారులు అందులో పడి కాళ్లు చేతులు విరిగిన సందర్భం లు ఉన్నాయి కావున అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే గేట్ వాల్కు మూత వెయ్యాలని మండల ప్రజలు పంచాయతీ కార్యదర్శి స్పందించాలనికోరారులేనియెడల కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తామని మండల ప్రజలు డిమాండ్ చేశారు.

www.tholiaksharam.com
30 Nov 2024 - Page 5

**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 30:** మండల కేంద్రంలో హై స్కూల్ ఎదురుగా గేట్ వాల్ మూత తీయడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని తొలి అక్షరం.దినపత్రిక అధికారులు జాడ ఎక్కడ!శీర్షికతో శనివారం వార్తను ప్రచురించింది. తొలి అక్షరం దినపత్రిక వార్తకు ఎంపీడీవో కిన్నెర యాకయ్య. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు స్పందించి శనివారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలో. హై స్కూల్ ఎదురుగాగేటు వాల్ పంచాయతీ సిబ్బందితో కలిసిగేటు వాల్ పై మూత వేయించారు అధికారులకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ లైన్ క్లాసెస్ ప్రారంభం



**తొలిఅక్షరం/నర్సంపేట నవంబర్ 30:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ 1,3,5 సెమిస్టర్ కు సంబంధించినటువంటి బి ఏ,బీకామ్,బీఎస్సీ, గ్రూపులకు సర్క్యులర్ యూనివర్సిటీ విశ్వ విద్యాలయం స్టూడెంట్ సర్వీస్ బ్రాంచ్ ఆఫీస్ డైరెక్టర్ ఎల్ వి కె రెడ్డి ఆఫ్ లైన్ షెడ్యూల్ ను శనివారం విడుదల చేశారు ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మరియు అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ... తరగతులు డిసెంబర్ 1 నుండి రెండో శనివారం ప్రతి ఆదివారం, 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు అధ్యయన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని. కావున విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సిందిగా తెలిపారు ఇతరసమాచారంకొరకు, 7382929577 సంప్రదించాలన్నారు.

## రైతు పండగ సందర్భంగా రైతు వెదుకలో ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల వీడియో కన్ఫరేన్స్ వీక్షిస్తున్న రైతులు



**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 30:** పెద్దవంగర మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతు సోదరులకు,ప్రజా ప్రతినిధులు ,తహసీల్దార్ మహేందర్. ఎంపీడీఓ వేణుమాధవ్. అగ్రికల్చర్ ఆఫీసర్ స్వామి నాథ్. రైతుపండగ అమిస్తాపూర్, మహబూబ్ నగర్ జిల్లాలో, సాయంత్రం 3.30 గంటలకు,వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమము రైతులను ఉద్దేశించి , వారి యొక్క అమూల్యమైన సందేశాలు మన పెద్దవంగర లో ఉన్నటువంటి రైతు వేదిక నందు ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు మండలంలోని సమస్త రైతులు సన్న వడ్ల బోనస్ మరియు రుణమాఫీ గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈవోలు యశస్విని. రైతులు ముద్దసాని సురేష్. రంగు మురళి. రైతులు తదితరులు పాల్గొన్నారుద.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల మహేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 30:** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల మహేష్ అన్నారు.డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.పట్టణ అధ్యక్షులు గారా అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని మార్చాలంటే పార్లమెంటులో చర్చ జరిగి మెజార్టీ సభ్యుల ఆమోదం పొందాలన్నారు. ఎస్సీ కులగణన జరిగిన తర్వాత మాత్రమే వర్గీకరణ అంశంపై మాట్లాడాలన్నారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు 1000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి సామాజిక వర్గంలో స్ఫూర్తిని నింపాడని తెలిపారు. హైదరాబాదులో నిర్వహించే ఈ సభ చారిత్రాత్మకంగా మారుతుందని పేర్కొన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజ్యాధికారమే లక్ష్యంగా మనువాదులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వర్గీకరణ విషయంలో రాజకీయ పార్టీలు అనాలోచిత నిర్ణయాలు చేయకుండా ఉండేందుకు సభ దోహదపడుతుందన్నారు.సింహ గర్జన సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ నాయకులు యనమాల రాకేష్, తొర్రూరు మండల అధ్యక్షులు అనపర్తి నగేష్,మండల నాయకులు రాయిపల్లి రవి,యనమల శ్రీనివాస్, గార సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన పురస్కరించుకొని చెద్దర్లు స్వీట్స్ పంపిణీ..

- పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు...
- దేవుని దయ ప్రజల జీవన ఉంటే దేశవ్యాప్తంగా సేవ చేస్తాం బనిశెట్టి విజయ వెంకటేష్..





**తొలి అక్షరం/కేసముద్రం,30:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో చైతన్య నగర్ కాలనీలో వృద్ధులకు మహిళలకు బని శెట్టి లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు మహిళలకు యాచకులకు దుప్పట్లు (చెద్దర్లు )శనివారం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరగగా నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లిరోజు లు ఇలా నిరుపేదలకు తమకు తోచిన దాంట్లో కొంచెం సహాయం చేయడం ఆశీర్వాదకరంగా ఉంటుందని దేవుని దయ ప్రజల దీవెన కూడా ఉంటాయని అన్నారు నేటి యువత కేకులు కట్ చేసి దుర్వేసనలకు పాల్పడుతూ డబ్బులు ఖర్చు పెడుతూ తమ జీవితాలను ,డబ్బును, వృధా చేస్తున్నాయని చెడిపోతున్నారని, నేటి యువత రేపటి భారతదేశ దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు అని అన్నారు ప్రతి ఒక్కరు తోచిన దాంట్లో నిరుపేదలకు తోటి వారికి సహాయం అందించాలని అన్నారు మా కుమారుడు బనిశెట్టి లోకేష్ జన్మదిన ని ఇలా మీ మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉంద ని ప్రజల దయ దేవుని దీవెన నాకు ఉంటే ప్రపంచమంతా సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లందాస్ సుధాకర్ ఆగే సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జీఎంపీఎస్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులు కేశబోయిన మల్లయ్య యాదవ్
- ప్రధానకార్యదర్శి కందుల బుచ్చయ్య యాదవ్

**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 30:** జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర్యంలో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం పెద్దవంగర మండల కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గౌరవ అధ్యక్షుడు రాసాల సమ్మయ్య యాదవ్, మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం యాదవ్ , పాక అనీల్ కుమార్ యాదవ్, ప్రధానకార్యదర్శి కందుల బుచ్చన్న యాదవ్, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి యాదవ్,ముఖ్యసలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న,ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్,సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్,పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, నక్కలబోయిన రవి ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో మల్లయ్య యాదవ్ బుచ్చయ్య యాదవులు మాట్లాడుతూ గొల్ల కుర్మల హక్కులకోసం ప్రతి ఒక్క యాదవుల కోసం సమాజ సేవా చేస్తాము అన్నారు.



## రత్న పాఠశాలలో హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఎలక్షన్స్

- విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక్షంగా ఎలక్షన్స్ ఎలా నిర్వహించబడతాయో అవగాహన
- రత్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), నవంబర్30:** విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక్షంగా ఎలక్షన్స్ ఎలా నిర్వహించబడతాయో అవగాహన కలుగుతుందని రత్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్ అన్నారు. శనివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని రత్న పాఠశాలలో ఎక్స్ట్రా కర్క్యులర్ యాక్టివిటీ లో భాగంగా హెడ్ బాయ్,హెడ్ గర్ల్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఎలక్షన్స్ అంటే ఏమిటి ఓటింగ్ విధానం ఎలా జరుగుతుంది.నామినేషన్ అంటే ఏమిటి? ఓటు వేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటివి అనే విషయాలను విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాల్లో పాఠశాలలో నిర్వహించిన ద్వార విద్యార్థుల్లో అవగాహన పెరుగుతుందని తల్లిదండ్రులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిబ్బు పాల్, పాఠశాల ప్రిన్సిపల్ కడియం శ్రీనివాసులు, పాఠశాల సీనియర్ టీచర్ నయీముద్దీన్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవయవ దానం కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా






**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 30:** పెద్దవంగర మండల కేంద్రం లో వడ్డేకొతపెల్లి జెడ్పి ఎస్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రధానకార్యదర్శి వెలిదె సురేష్ కుమార్ అధ్యక్షతన అవయవ దానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో వెలిదె సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు బ్రెయిన్ డెడ్ అయిన లేదా మరణించిన ఒక్కరి నుండి సకాలంలో అవయవ దానం వల్ల పలువురికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, మరణించినా ఆ వ్యక్తి అవయవాలు మరొకరి శరీరంలో జీవించి ఉంటాయని, అవయవ దానంపై అపోహలు ఉండరాదని, అవగాహన ద్వారా మాత్రమే అవయవ దానం చేయుటకు ముందుకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద వంగర పోలీస్ సిబ్బంది వెంకటయ్య, సుధాకర్, విజయ్, అనిత మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి సురేంద్ర కుమార్, ఎం పద్మ, కె రమేష్, కె రవి, పి శ్రీధర్, కే దయాకర్.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీనీ కలిసిన ప్రొబిషనరీ ఎస్సైలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),నవంబర్30:** ఎస్సై ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సై లు శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్యను మర్యాదా పూర్వకంగా కలిశారు.శిక్షణ పూర్తి చేసుకుఎన్న నూతన ఎస్సై లు జిల్లాకు వచ్చినందుకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్యను అభినందించారు.ప్రొబిషనరీ ఎస్సై లకు ఒక నెల రోజుల శిక్షణ గురించి మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్లను కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని అడిషనల్ ఎస్పీ సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు.అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్సై లు కే.రవికుమార్,ఎస్కే.ఖాదర్ పాషా,పి.నరేష్,ఎం.శివ రామ కృష్ణ, మైబూభి,అంజమ్మ,మౌనిక లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 11 నెలల పాలన నిర్లక్ష్యానికి రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థ



తొలి అక్షరం/చెన్నారావుపేట నవంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వ 11 నెలల పాలన నిర్లక్ష్యానికి రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థ కుప్పకూలిన వ్యవహారంపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నేడు తెలంగాణ భవన్ నుండి గురుకుల బాటకు బయలుదేరిన బిఆర్ఎస్వీ నాయకుల వాహనాలకు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ , మాజీ ఎమ్మెల్యేబాల్క సుమన్ , రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ డా.కేతిరెడ్డీ వాసుదేవ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,సీనియర్ విద్యార్థి నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి గురుకులాలలో ఉన్న సమస్యలపై డిసెంబర్ 1 నుండి 7వ తేది వరకు రాష్ట్రంలోని గురుకులాలను అధ్యయనం చేసి రిపోర్టును రాష్ట్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నియమించిన ఫైవ్ మెన్ కమిటీకి విద్యార్థి నాయకులు అందజేస్తారు.ఫైవ్ మెన్ కమిటీ ఇచ్చిన రిపోర్టును బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వారా అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి అందజేసి, ప్రతిపక్ష పార్టీ గా అసెంబ్లీ సమావేశాలలో గురుకులాల సమస్యలపై పూర్తి ఆధారాలతో ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నది.కార్యక్రమంలో గురుకుల బాటకు సంబంధించి 33 జిల్లాల ఇన్చార్జిలు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ అధికారులు

- రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం




తొలి అక్షరం/మిర్యాలగూడ, నవంబర్ 30: విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు.గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమన్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ అఖిల్ బన్నీ బిస్మిల్లా సూర్య సైదులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 8 రూపాయలతో నాణ్యమైన భోజనం ఎలా పెట్టాలి.అంటున్న.. మహిళా సంఘాలు..

- పరిశీలించిన బహుజన్ సమాజ్ పార్టీ





తొలి అక్షరం/నర్సింహులపేట నవంబర్ 30: మోడల్ స్కూల్ మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు భోజనం చేసిన బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి ఎల్.విజయ్ కాంత్ ఆధ్వర్యంలో భోజనం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఖైదీలకు నాణ్యమైన భోజనం పెడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.అదేవిధంగా ఓక్కో విద్యార్థికి 8 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుంది... దానిని 300 రూపాయలు ఇచ్చి పేద బిడ్డలయిన ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనార్టీ అగ్రకులాల పేదల పిల్లలకు వంటగది,గ్యాస్ సిలిండర్ల, పోయ్యి మహిళా సంఘాలు కూలీ గిట్టుబాటు ధర లేదు... బయట కూలీ పోతే ?300 వస్తుంది.. మా పేద పిల్లలకు ఆత్మగౌరవం తో మహిళా సంఘాలుగా వండిపెడుతున్నమని..5-6 నెలలు గా బిల్లులు రాకపోవడంతో వడ్డీలకు తెచ్చి బోజనాలు పెడుతున్నాం అని వాపోయారు... అలాగే తుట్టె పట్టిన బియ్యం ప్రభుత్వం పంపిస్తే మాతప్పు ఎలా అవుతుంది భాధపడ్డారు కావున వెంటనే ప్రభుత్వం నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి, భాషిపంగు మహెందర్ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు... మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు..



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్వేయం..!!

- రైతు పక్షపాతి రేవంత్ సర్కార్..
- సన్నాలకు బోనస్ తో రైతు కండ్లలో ఆనందం ..
- త్వరలో రైతు భరోసా ఎకరానికి రూ.7500లు..
- రైతు పండగ రోజు వెల్లడించిన డిసిసి ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్..




తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 30:రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్వేయమని డిసిసి ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్ అన్నారు.శనివారం నెల్లికుదురు మండల కేంద్రంలోని శ్రీరామగిరి, ఎర్రబెల్లి గూడెం, నెల్లికుదురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు కాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, గుండా వెంకన్న దేవేందర్ రావు, అధ్యక్షతన జరిగిన రైతు పండుగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎదుకుదురులో జరిగిన రైతు పండుగ కార్యక్రమంలో డిసీసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, సన్నాలు పండించిన రైతులకు క్వింటాలకు బోనస్ 500 రూపాయల చెల్లించడం తో రైతుల కండ్లలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. గత ప్రభుత్వం ఏ రోజు కూడ రైతుల గురించి ఆలోచించకుండా "వరివేస్తే ఊరి' అని ప్రచారం చేసి నేడు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు టి ఆర్ ఎస్ కు లేదన్నారు.నాడు వైఎస్ రాజ శేఖర్ రెడ్డిహయం లో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కు దక్కగా,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.త్వరలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు భాగంగా రైతు భరోసా వచ్చే నెలలో ఎకరానికి రూ,7500 లు ఇచ్చి తిరుతుందన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.ఇకనైనా ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్ర కిసాన్ రైతుకు కోఆర్డినేటర్ పెరుమాళ్ళ గుట్టయ్య గౌడ్, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరక్టర్ భాస్కర్ నాయక్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, సీఈవోలు యాదగిరి, కత్తుల వెంకన్న, పులి సుభాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్



తొలిఅక్షరం/నర్సంపేట నవంబర్,30: నర్సంపేట పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు పండుగ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్.సొసైటీ చైర్మన్ బొబ్బల రమణ రెడ్డి. ఈ సందర్భంగా రైతులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు మెదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రైతు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపిలు, కార్పోరేషన్ చైర్మన్లు,పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు లక్షల 20వేల మంది రైతుల కి రెండు లక్షల రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని భారీ బహిరంగ సభను డిజిటల్ స్క్రీన్స్ లో వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వ్యవసాయశాఖ అధికారులు నర్సంపేట మండలంలోని రైతులు మరియునర్సంపేట కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి సర్వే డాటాను పరిశీలన



తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 30: వరంగల్ జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి జి,రామిరెడ్డి,ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా పరిషత్, వరంగల్ సర్వే డాటా ఎంట్రీ మండలంలో చేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి నెక్కొండ మండలం లకు వచ్చి ఉన్నారు. ఎం పీ డీ వో కార్యాలయము, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వే డేటాను ఆన్లైన్లో చేస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి చెందినారు. సీఈఓ జి రామ్ రెడ్డి ఇటీవల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల వరంగల్ యూనిట్కు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సందర్భాన్ని పురస్కరించుకొని, మండల పరిషత్ కార్యాలయం నెక్కొండలో సన్మానించడం జరిగినది. ఇందులో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వరంగల్ ,ఎంఎ ీ డీవో, మండల స్టార్స్ కల్ ఆఫీసర్ ఏ ఎస్ ఓ ,సూపర్డెంట్, ఏపీవో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ , టైపిస్టు , ఈసీ , టి ఏ లు, గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఫోర్త్ క్లాస్ ఎం ప్లాయిస్ మరియు ఇతర కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయం నెక్కొండ.

## ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్లో మోడల్ ఎలక్షన్స్




తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఆర్డిఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ లో మోడల్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఓటు హక్కును వినియోగించుకోవడం, ప్రజాస్వామ్య పద్ధతిని తెలుసుకోవడం, భావితరంలో నాయకత్వ లక్షణాల స్ఫూర్తిని పెంచే విధంగా పాలనా విధానాన్ని అర్థం చేసుకోవడం, కొరకు నమూనా ఎలక్షన్స్ నిర్వహణలో పాఠశాల హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎన్నికకు ఎన్నికలు పాఠశాల ప్రధానాచార్యులు మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి.

## రాష్ట్ర స్థాయి"సేపక్ తాక్ర" పోటీలకు హైస్కూల్ విద్యార్థులు..



తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్30: నెల్లికుదురు జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులురాష్ట్ర స్థాయి"సేపక్ తాక్ర"పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్టకోలు రవి వెల్లడించారు,కామారెడ్డిలో డిసెంబర్ 1నుండి 3వరకు జరుగు 68వ రాష్ట్రీయ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున ఎం.రితీష్,బి. సుమన్, జి . భారత్,బి.అశోక్, జి .కార్తీక్ కామారెడ్డిలో డిసెంబర్ 1నుండి 3వరకు జరుగు 68 వ రాష్ట్రీయ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్ట కోలు రవి తెలిపారు. ఉన్నత ప్రతిభ కనపరచి ఎంపికైనందున పాఠశాల .హెచ్ ఎం,రవి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నం మమత,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలగం శ్రీను, ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య పాఠశాల స్టాఫ్ సెక్రటరీ సి హెచ్ శ్రీనివాస్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి



తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి అల్లుడు కృతిక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిన్నారుల్ని ఆశీర్వదించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, బోనాల సమ్మయ్య. ఎర్ర ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్నం



తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని చంద్రుగొండ గ్రామ హేబిటేషన్ కింద ఉన్న మూడు తండా లో మూడు సారమ్మ- వస్త్రం ల ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ తో కాలిపోయింది. చెద్దర్లు,రెండు ఫ్యాన్లు,సెల్ ఫోన్లు రెండు, 20,000 నగదు రూ.లు , ఒక క్వింటాను సన్న బియ్యం సుమారు లక్ష రూ.ల విలువైన వస్తువులు ఖాళీ బుడదైనాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి లోని ఎస్టీ కాలనీ లో పౌరహక్కుల దినోత్సవం ఎస్ ఓ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవిహాజరై మాట్లాడుతూ, ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మాణం చేయాలని, అంటరానితనం రూపుమాపి సమానత్వం కొరకు సామాజిక చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే అందరూ సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని,ఆర్థిక,రాజకీయ, సామాజిక అభివృద్ధిలో ముందుండాలని అన్నారు, ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామన్నారు, అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది, అనంతరం మీటింగ్ వద్ద సహపంక్తి భోజనం చేయడం జరిగింది, ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ ,%�డ% మానిటరింగ్ సభ్యులు మాంకాల యాదగిరి, హెచ్ డబ్ల్యు ఓ రాజేంద్ర ప్రసాద్, సీసీ గంధం యాకాంబ్రం, పంచాయతీ సెక్రటరీ నాగార్జున, అంగన్వాడీ టీచర్ సునీత, ఆశా వర్కర్ మరియు, యుపిఎస్ ఉపాధ్యాయుడు కృష్ణ, రేషన్ డీలర్ రేణుకా, మాజి ఎంపీటీసీ వినయ్ కుమారి, సి ఇ అసిస్టెంట్ రాజేష్, ఎస్ ఆర్ పి యాకు, ప్రశాంత్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవంలో తహసిల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శివాని,ఎస్ఐ రాకేష్ రెడ్డి



**తొలిఅక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 30:** చెన్నారావుపేట మండలం ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955 అనుసరించి షెడ్యూల్ కులంలో మరియు షెడ్యూల్ తెగల పై జరుగుతున్న అంటరానితనం. అస్పృశ్యత నిర్మూలన మరియు అవగాహన కల్పించుటకు గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.శనివారం మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం బాధ్యత పాటిస్తూ ప్రతి ఒక్కరికి చట్టాలపై వివక్షత ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న అత్యాచారాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ రాజ్, డాక్టర్ భద్రయ్య, ఐ.సీ.పీ.ఎస్ సూపర్వైజర్ రాధా, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్న, సిసి మాణిక్యం, ఆర్ఐ రషీద్, మండల మహిళా సంఘం సమైక్య అధ్యక్షురాలు హైమా, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రామ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పిఏసిఎస్‌లో 'రైతే రాజు' పండుగ

- రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం: మూల మధుకర్ రెడ్డి..




**తొలిఅక్షరం/బయ్యారం, నవంబర్ 30:**మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి రైతే రాజు పండుగను సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి 54,280 కోట్లు ఖర్చు చేసిందని ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కిందని అన్నారు. రైతు రుణమాఫీకి 22,22,67 మంది రైతులకు రూ.18 వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం మరియు వరదల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని,ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ,వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రూ.2 కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం రైతులు సమక్షంలో సంఘం డైరెక్టర్లు చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామ రెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, బండారి మల్లయ్య, రైతులు గంద్రాతి సత్యనారాయణ రెడ్డి, కొల్ల హరినాథ్ బాబు,రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, సంఘ సిబ్బంది అనూష, సురేష్, వెంకటేష్, ముధాకర్, గణేష్ పాల్గొన్నారు.



# స్వయం ఉపాధిలో లాభాలు ఘటించాలి..

- కిరాణం షాప్‌ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్..



**తొలి అక్షరం/కేసముద్రం,నవంబర్ 30:** స్వయం ఉపాధి లో లాభాలు ఘటించాలన్నారు.శనివారం కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో సమ్మీగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కిరాణ షాపును ప్రారంభించారు.అర్పనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ– యాకయ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సమ్మి గౌడ్ ప్రారంభించగా, ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని,ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి కొరకు కృషి చేయాలన్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సమ్మె గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జానీ, వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి,వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, సురేష్,యాకయ్య, కంచకట్టయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి




**తొలిఅక్షరం/నర్సంపేట, 30:** నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల రవి – స్వరూప దంపతుల పుత్రిక నామిక మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,బిజేపి జిల్లా నాయకులు తడుక అశోక్,బిజేపి నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శిలు బచ్చు వేంకటేశ్వరావు మరియు తడుక వినయ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్,మండల ఉపాధ్యక్షుడు పెరుమల్ల కోటి, బిజేపి నాయకులు రాధారపు అశోక్,మండల సీనియర్ నాయకులు వళ్లే పర్వతాలు, మండల యువ మోర్చా అధ్యక్షులు గుగులోతు తిరుపతి,ఓబీసీ అధ్యక్షులు ఈర్ల నాగరాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగిరెడ్డి రాజిరెడ్డి,డికొండ సునీల్, మండల సీనియర్ నాయకులు వళ్లే పర్వతాలు,బానోతు రాందన్, ఆనుమండ్ల బుచ్చిరెడ్డి,బుక్య సారయ్య, గుండెబోయిన నవీన్, అజ్మీర లాలు,మైపాల్,మండల నాయకులు పాల్గొన్నారు.

# బాలలు అందరికీ చదువు, ఆరోగ్యం, భద్రత ముఖ్యం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్30:** బాలలు అందరికీ చదువు, ఆరోగ్యంతో పాటు బాల బాలికల భద్రత ముఖ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పిల్లలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని తెలిపారు. బాలికలు ఏవైనా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. మన బాల్యం ఎంత హ్యాపీగా ఉంటుందో జీవితం అంతే హ్యాపీగా ఉంటుందని అన్నారు. పిల్లలు ఒక నిర్ణీత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కేవలం చదువు పైన మాత్రమే దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 2వ ర్యాంక్, ఇండియా 1వ ర్యాంకర్ ఏరిగైసి అర్జున్ కి కలెక్టర్ ప్రావీణ్య గారితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.











# రామాలయానికి మహా నైవేద్యం కోసం బియ్యం అందజేత



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి మండల కేంద్రంలోని చెందిన పుట్ట పద్మ సంపత్ దంపతులు స్వామి వారికి మహా నైవేద్యం కొరకు 50 కేజీల బియ్యాన్ని, అదేవిధంగా అఖిల్ రైస్ దుకాణం వారు బొక్క విజయ శ్రీనివాస్ దంపతులు స్వామివారికి నిత్యం అర్చన కొరకు కొబ్బరి కాయలను, అదేవిధంగా యాంసాని రమాదేవి రాజన్న స్వామివారికి ధూప దీప నైవేద్యం కింద 25 కేజీలు బియ్యం ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ వారికి పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# కామెన్ మెస్‌లో భోజనం చేసిన ఎమ్మెల్యేలు,ఎంపీ





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి. సైదులు),నవంబర్30:** కాకతీయ విశ్వవిద్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించిన యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న కామన్ మెస్ లో వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్. నాగరాజు, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యలు భోజనం చేశారు.

# గాన రత్న గాన కోకిల అవార్డుకు ఎంపిక

**తొలి అక్షరం/మంథని:** మంథని పట్టణంలో శనివారం నాడు మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఘంటసాల 103వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ప్రముఖ గాయకులు సర్వ చిన్నబాపు, వనమలై అరుణ దేవి లకు గాన రత్న,గాన కోకిల బిరుదులను ఇస్తూ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు మాచిడి రవితేజ గౌడ్,జవహర్ కుమారి దంపతులు ఘంటసాల జయంతి అవార్డుల పురస్కారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణలు పాల్గొన్నారు.

# నూతన పట్టణ బ్యాటరీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్ది విజయ్ భాస్కర్...

**తొలి అక్షరం/కరీంనగర్,నవంబర్ 30 :** కరీంనగర్ కోతి రాంపూర్ లో ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది విజయభాస్కర్ ఉపాధ్యక్షులుగా కంకణాల అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ దర్శనాల కృష్ణ కార్యదర్శిగా అప్రోచ్ కాజా పాషా మోయిన్ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య సలహాదారులుగా రేగళ్ల నగేష్ ముఖ్య కార్యదర్శి రూపేష్ రమేష్ ఇమ్రాన్ జాకీర్ ఖాన్ యాకూబ్ ఓదెలు శ్రీనివాస్ అమీర్ ఖాన్ గార్లను కరీంనగర్ బ్యాటరీ షాప్ ఓనర్స్ (30) మంది సభ్యులుగా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# ప్రపంచ పర్యావరణ సంస్థకు ఉత్తమ ఎన్జీవో సేవ పురస్కారం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్30:** బిక్కి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో టీ హబ్బులో జరిగిన జాతీయస్థాయి అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమంలో గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థలు జాతీయ స్థాయి ఉత్తమ ఎన్జీవో సంస్థనీ గుర్తించి హైదరాబాద్ నగరంలో టీ హబ్బులో బిక్కి సంస్థ వారు జాతీయ స్థాయి ఉత్తమ ఎన్జీవో అవార్డుచేత సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సమస్త అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర కి సమస్త కార్యవర్గ సభ్యులు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ చెల్లూరి శ్రీనివాస్ కి శివదాసు గోపాల్ నాయుడు ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ బృందం అవార్డుని స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రపంచ పర్యావరణ సంస్థ నేడు దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం పైన ప్రజలను విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం కల్తి లేని కాలుష్యం లేని మంచి ఆహారం కోసం స్వచ్ఛమైన గాలి కోసం స్వచ్ఛమైన మంచినీరు కోసం భవిష్యత్తు తరాలు గాలిని కూడా కొనుక్కునే దయనీయమైన స్థితిలోకి వెళ్లకుండా ఉండడం కోసం గాలి కాలుష్యాన్ని వాయు కాలుష్యాన్ని ప్రభుత్వాలు ప్రజలు స్వచ్ఛందంగా విద్యార్థి లోకాన్ని చైతన్యవంతులను చేస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ గత 12 సంవత్సరాలుగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక సెమినార్లను సదస్సులను ఏర్పాటు చేసి నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో 1000 నుంచి 1500 పాఠశాలల్లో ప్రతి ఉదయం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమం నేచర్ అవర్ టీచర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది ప్రతిరోజు వేలాది మంది విద్యార్థులు వారు తినే ఆహార పదార్థాలు ప్లాస్టిక్ బాక్సులలో కాకుండా స్టీల్ బాక్స్ లలో లంచ్ తెచ్చుకునే విధంగా స్నాక్స్ తెచ్చుకునే విధంగా పర్యావరణ సంస్థ విశేషంగా కృషి చేసింది.మైక్రో ప్లాస్టిక్ మూలంగా విద్యార్థులకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నట్లుగా ప్రపంచ పర్యావరణ సంస్థ పరిశోధనలు తెలియని విషయాలను విద్యార్థుల విద్యార్థులకు తెలియపరచి నేడు ప్లాస్టిక్ భూత నుంచి విద్యార్థిని విద్యార్థులను ప్రజలు రక్షించడంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ముందు వరుసలో నిలిచింది ప్లాస్టిక్ వాటర్ బాటిలలో విద్యార్థులు ప్రతిరోజు నీళ్ళు తెచ్చుకోవడం మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు మానసిక సమస్యలు విద్యార్థిని విద్యార్థుల పైన పడుతున్నాయని ప్రపంచ పర్యావరణ సంస్థలు అధ్యయనాలను చేసి స్టీల్ వాటర్ బాటిల్ రాగి వాటర్ బాటిల్ మట్టి వాటర్ బాటిల్ వాడాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది. నేడు వేలాదిమంది విద్యార్థులు విద్యార్థులు దీని పాటిస్తున్నారు భవిష్యత్తులో ప్రతి విద్యార్థి తన జీవితంలో ప్లాస్టిక్ పదార్థాలకు ప్లాస్టిక్ ఉత్పత్తులకు దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించడం కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ నినాదమే పర్యావరణ పరిరక్షణకే విశ్వ మానవులంతా ఏకమవుతాం కులం మతం ప్రాంతం లింగభేదం లేకుండా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరి రక్షించుకోవడం అంటే అన్ని మతాలలో ఉన్న దైవం ప్రకృతి దైవాన్ని కాపాడుకోవడం దైవమంటేనే ప్రకృతి ప్రకృతి అంటేనే దైవం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న ఈ మహా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎవరికి వారు స్వచ్ఛందంగా ఈ మహా సంకల్పాన్ని సాధించడానికి తోడ్పాటున అందించాలని భద్ర పిలుపునిచ్చారు

# ఎమ్మెల్యే ల ఆధ్వర్యంలో కేయులో సమస్యల పరిష్కారంపై సమీక్ష సమావేశం





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్30:** కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీ ప్రతాప్ రెడ్డి,రిజిస్టర్ మల్లారెడ్డి,పాలక వర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి,మౌళిక సదుపాయాల కల్పన,విద్యార్థుల సుదీర్ఘ,సమకాలిక సమస్యల పరిష్కారంపై పరిపాలన భవన మందిరంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు లు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు మేము గెలిచిన తరువాత ఎమ్మెల్యే లు అందరం కలసికట్టుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్,ఎంజీఎం దవాఖాన,కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించడం జరిగిందన్నారు.అందులో భాగంగా యూనివర్సిటీ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారు.వచ్చే నెల 23తేదీన మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుంది అ రోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో సమావేశం చేసి భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది.యూనివర్సిటీ భూముల విషయంలో నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరపాలని ,చుట్టూ ప్రహరీ నిర్మాణం పై జరగల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది.సమూలన ప్రక్షాళన చేసి నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టేలా కొన్ని కీలక తీర్మానాలు చేయడం జరిగింది.మహిళల డైనింగ్ హాల్ ,నూతన భవనాల నిర్మాణాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.అందరం కలిసి కట్టుగా వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయించుకుంటాం.ఎందరో మహనీయులకు మేధో శక్తిని అందించిన విద్యాదేవాలయం కాకతీయ విశ్వవిద్యాలయం.

**తెలంగాణ ఉద్యమాల్లో కెసిఆర్ పాత్ర శూన్యం:** రాష్ట్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమం తొలుత చేపట్టింది కాకతీయ విశ్వవిద్యాలయం నుంచే గత పాలకుల తమ రాజకీయ స్వలాభాల మనుగడ కోసం ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి మల్లారెడ్డి,పల్లా రాజేశ్వరరెడ్డి చేతుల్లో పెట్టారు.నాటి ఉద్యమంలో నీ వెంట నడిచిన కేయు విద్యార్థులు ఈ రోజు ఒక్కరైనా ఉన్నారా?మీ పదేళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించారా?కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులతో,అధ్యాపకులతో కనీస అవసరాలు మౌలిక వసతుల పై కూలంకషంగా చర్చించడం జరిగింది.మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలపై చర్చలు జరిగాయి.ఎంతో చరిత్ర,వనరులు కలిగిన కాకతీయ యూనివర్సిటీ ని అభివృద్ధి చేసే భాధ్యత మేము తీసుకున్నాం.ఈ సమావేశంలో ఎక్జిక్యూటివ్ మెంబర్స్ అనితా రెడ్డి,చిర్ర రాజు,సురేష్ లాల్,రమ,పుల్లూరు సుధాకర్, సుదర్శన్,కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థల ప్రిన్సిపల్స్,డీన్‌లు ,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**● ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి... ● ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**






**తొలి అక్షరం/పెద్దపల్లి, నవంబర్- 30:** డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సిఎం పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మంద కృష్ణమాదిగ ఆత్మీయ పరామర్శ..



**తొలి అక్షరం/టేకుమట్ల, నవంబర్ 30:** టేకుమట్లలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్ మాదిగ తాత అయినటువంటి దూడపాక లింగయ్య మృతి చెందగా ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల. చంద్రమౌళి మాదిగ, జిల్లాసీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధానకార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ,మేకల రమేష్ మాదిగ,టేకుమట్ల మండల ఇంచార్జిలు రాం రాంచందర్ మాదిగ, రేణుకుంట్ల శంకర్ మాదిగ, చిట్యాల ఇంచార్జి నేరెళ్ల ఓదెలు మాదిగ, నాయకులు తాండ్ర దినేష్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, మచ్చ శ్రీకాంత్ మాదిగ,సంగి రవి, పాల శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంపిఎస్ టేకుమట్ల మండల కమిటీ ఎన్నిక

**- మండల ఇంచార్జిలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాం రాంచందర్ మాదిగ**



**తొలి అక్షరం/టేకుమట్ల, నవంబర్ 30:** టేకుమట్ల మండల కేంద్రంలో మండల కమిటి ఎన్నుకుంటున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎం పి ఎస్ టేకుమట్ల మండల ఇంచార్జీలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాం రాంచందర్ మాదిగలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ చివరి దశలో ఉందని, కమిటీల పునఃనిర్మాణం చేయడం ద్వారా రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఆదివారం జరిగే మండల కమిటి ఎన్నికకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, మరియు ఇతర జిల్లా సీనియర్ నాయకులు హాజరవుతున్నారని,ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ నాయకులు ఉదయం 11 గంటలకు టేకుమట్ల మండల కేంద్రంలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలు



**తొలి అక్షరం/ఖానాపూరం, నవంబర్ 30:** బుధరావుపేట, మంగళవారిపేట, ధర్మరావుపేట గ్రామాల పద్మశాలి కుల బాంధవులు ధర్మ రావు పేట గ్రామ శివారులోని పగడాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా వన భోజనాలు చేయడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు లింగ బత్తులయాక సాయన్న మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కుల సభ్యులకి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరము ఇదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాను.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశాలి మండల అధ్యక్షుడు కుడికాల సాంబయ్య మండల ప్రధాన కార్యదర్శి తౌటు రమేష్ మరియు మూడు గ్రామాల ఉపాధ్యక్షులు దేవులపల్లి నరసయ్య ప్రధాన కార్యదర్శి అడ్లగట్ల ప్రసాద్ కోశాధికారి చుట్టాల దయాకర్ గౌరవ అధ్యక్షులు కోడెం రమణ బింగి రాజు పరిసరవి కందగట్ల బిక్షపతి లింగ బత్తుల హరీష్ చిట్యాల వీరన్న కుసుమ శ్రీను నాగరాజులు పాల్గొన్నారు.

